


అక్షర విజేత పాఠకులకు ఉగాది శుభాకాంక్షలు....
ఇట్లు, అక్షర విజేత ఎడిటర్: అనిల్ కుమార్

TELTEL/2021/81079 ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

CIRCULATED FROM TELANGANA, ANDHRA PRADESH, TAMIL NADU AND KARNATAKA

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

| మంగళవారం, ఏప్రిల్ 09, 2024 | AKSHARA VIJETHA Telugu Daily | సంపుటి : 4 | సంచిక : 183 | వెల : రూ. 6.00 | పేజీలు : 06 |
|---|---|---|---|---|---|

# పొంచి ఉన్న వడదెబ్బ ముప్పు



- వడగాడ్పులకు జనం బెంబేలు
- మార్చి నుంచి ఇప్పటివరకు 90 మందికి వడదెబ్బ

**అక్షర విజేత,అమరావతి:**
రాష్ట్రంలో ఎండలు కారెత్తిస్తున్నాయి. దీనికి తోడు వడగాడ్పులూ వీస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం 8, 9 గంటల ప్రాంతంలోనే ఇంటినుంచి అడుగు బయట పెట్టలేని పరిస్థితి నెలకొంటోంది. తీవ్రమైన ఎండలు, పదగాడ్పుల కారణంగా.. మార్చి నుంచి ఇప్పటివరకూ రాష్ట్రవ్యాప్తంగా 90 మంది వడదెబ్బ బారినపడ్డారు. ఈ క్రమంలో రైతులు, భవన నిర్మాణ, ఇతర కార్మికులు, ఉపాధి కూలీలు, సాధారణ ప్రజలు సైతం ముందు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉదయం 11 గంటల తర్వాత నుంచి సాయంత్రం ఎండ తగ్గే వరకూ ఇంటి నుంచి బయటకు వెళ్లొద్దని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలితే.. బాధితుడిని వెంటనే చల్లని ప్రదేశానికి చేర్చి ప్రథమ చికిత్స చేయాలి. దుస్తులు పదులు చేసి చన్నీటితో శరీరాన్ని తడపాలి. ఈ విదంగా చేస్తే రక్తనాళాలు కుచుకుపోకుండా ఆపే అవకాశం ఉంటుంది. గజ్జల్లో, చంకల్లో, మెడ వద్ద ఐస్ ప్యాక్లు ఉంచాలి. ఈ చర్యలు తీసుకుంటూనే వీలైనంత త్వరగా ఆస్పత్రికి తరలించడం కోసం 108కు ఫోన్ చేయాలి. 72 ఆస్పత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతుండటంతో ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపడుతోంది. వడదెబ్బ నివారణకు, అనుసరించాల్సిన విధానాలపై ఇప్పటికే వైద్య శాఖ మార్గదర్శకాలిచేడింది. పీహెచ్సీ వైద్యులు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్లో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్వో), ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు క్షేత్ర స్థాయిలో ప్రజలకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వం ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేసింది. గర్భిణులు, ఆరేళ్లలోపు పిల్లలకు వీటిని పంపిణీ చేస్తున్నారు. గతేడాది అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదై, వడదెబ్బ కేసులు ఎక్కువగా నమోదైన 72 ఆస్పత్రులను వైద్య శాఖ గుర్తించింది. వీటిల్లో క్లైమేట్ రెసిలియంట్ వార్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. వడదెబ్బ బాధితులకు వైద్యం అందించడానికి వీలుగా ఈ వార్డుల్లో ప్రత్యేక వసతులను ఏర్పాటు చేస్తున్నారు.

**ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఆదివారం నమోదైన ఉష్ణోగ్రతలు**

| నగరం/పట్టణం | గరిష్టం | కనిష్టం |
|---|---|---|
| మార్కాపురం | 46.0 | 22.0 |
| రాజమహేంద్రవరం | 45.0 | 24.0 |
| రెంటచింతల | 44.3 | 26.6 |
| కర్నూలు | 43.3 | 29.2 |
| కడప | 42.8 | 25.2 |
| తిరుపతి | 42.0 | 41.5 |
| భీమవరం | 42.0 | 24.0 |
| తాడేపల్లిగూడెం | 41.0 | 24.0 |
| నెల్లూరు | 41.0 | 26.0 |
| గుంటూరు | 41.0 | 27.0 |
| విజయవాడ | 41.0 | 26.0 |
| ఏలూరు | 41.0 | 25.0 |
| చిత్తూరు | 40.8 | 21.0 |
| విజయనగరం | 40.0 | 33.0 |
| విశాఖపట్నం | 38.2 | 26.8 |

## రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ ఉగాది శుభాకాంక్షలు



రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు, విజయాలు సిద్ధించాలని సీఎం ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని అన్నారు.
కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ఎల్లో మీడియా దుష్ప్రచారంపై ఏపీ సీఐడీ సీరియస్




**అక్షర విజేత, ఇంటర్నెట్ డెస్క్:**
ఎల్లో మీడియా చేసే దుష్ప్రచారంపై ఏపీ సీఐడీ సీరియస్ అయింది. ఇన్నర్ రింగ్ రోడ్ స్కామ్లో హెరిటేజ్ డాక్యుమెంట్లు తగలబెట్టారంటూ ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడింది. ఫైల్స్ తగలబెట్టారంటూ చేసిన ప్రచారాన్ని సీఐడీ తీవ్రంగా ఖండించింది.
ఈ మేరకు సీఐడీ ఐజీ రఘురామిరెడ్డి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'డాక్యుమెంట్లు కాల్చారంటూ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోంది. కొన్ని ఛానళ్లలో బాధ్యత రహితంగా ప్రచారం చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డు సహా 5 కేసుల్లో ఛార్జ్ షీట్లు దాఖలు చేశాం. ప్రతి ఛార్జ్ షీట్‌కు 8 వేల నుండి 10 వేల కాపీలతో రూపొందించాం. ప్రతి కేసు ఛార్జ్ షీట్ కాపీలను ప్రతి కేసులో ఉన్న నిందితులకు అందించాం.

హెరిటేజ్కి సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని కోర్టుకి అందజేశాం. హెరిటేజ్ కంపెనీకి చెందిన వ్యక్తుల ఐటీ రిటర్న్స్ వివరాలు కోర్టుకి అందజేశాం. హెరిటేజ్ కంపెనీకి చెందిన వారికి కూడా ఆ డాక్యుమెంట్లు అందించాం' అని సీఐడీ ప్రకటనతో పేర్కొంది.

# నాడు చతికిల 'బడి'.. నేడు ఉజ్వలంగా మారి..




చంద్రబాబు పాలనలో ప్రకాశం జిల్లా మురారిపల్లి ప్రభుత్వ పాఠశాల దుస్థితి




సీఎం జగన్ పాలనలో అన్ని వసతులతో అభివృద్ధి చెందిన మురారిపల్లి ప్రభుత్వ పాఠశాల

- నాడు చతికిల 'బడి'.. నేడు ఉజ్వలంగా మారి..
- సర్కారు బడులను నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం..
- 2014-19 మధ్య 1,785 స్కూళ్ల మూసివేత
- ప్రైవేటు పాఠశాలల ప్రోత్సాహానికే కుటిల యత్నాలు
- ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పాఠశాలలకు మహర్దశ 2021లో సమగ్ర అధ్యయనం..
- సంస్కరణలు అమలు చేసిన జగన్
- మూతబడిన పాఠశాలలను తిరిగి తెరిపించిన ప్రభుత్వం
- మనబడి నాడు-నేడుతో అత్యాధునికంగా మారిన విద్యాలయాలు
- పుమారిన 45 వేల ప్రభుత్వ పాఠశాలలు.

ప్రభుత్వ బడులను గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూర్తిగా నిర్వీర్యం చేశారు. బడుల అభివృద్ధిని పూర్తిగా వదిలేయడంతో చాలా వరకూ శిథిలావస్థకు చేరాయి. ఇలాంటి బడుల్లో ఉండలేక చాలామంది పేదింటి పిల్లలు చదువుకు దూరమయ్యారు. బడులను బాగు చేయాల్సిన ఆ ప్రభుత్వం.. సరిపడినంత మంది విద్యార్థులు లేరన్న సాకుతో 2014-19 మధ్య 1,785 పాఠశాలలను మూసివేసింది. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సైతం విద్యా సంవత్సరం ముగిసిపోతున్నా పూర్తిస్థాయిలో అందివ్వలేకపోయింది. పేద పిల్లలకోసం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతలేకుండా చేసింది. తన వర్గంగా భావించిన నారాయణ, శ్రీచైతన్య వంటి విద్యా సంస్థలకు మేలు చేసేలా ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేశారు. చివరికి ఎంతో అనుభవం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు కూడా నారాయణ విద్యా సంస్థల సిబ్బందితో శిక్షణ ఇచ్చేందుకు కాంట్రాక్టు అప్పగించేలా దిగజార్చింది.
జగన్ హయాంలో బడులకు మహర్దశ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం పేదింటి పిల్లలు ప్రపంచంతో పోటీ పదాలని అనేక సంస్కరణలను అమలు చేసింది. 58 నెలల్లో దాదాపు రూ.73 వేల కోట్ల నిధులను వెచ్చించి 45 వేల ప్రభుత్వ పాఠశాలలను సమూలంగా మార్చేలా ప్రణాళికను అమలు చేసింది. ఓ పక్క పిల్లలను బడికి పంపించే ప్రతి తల్లి ఖాతాలో జగనన్న అమ్మఒడి కింద రూ.15 వేలు ఆమ చేసే సంక్షేమ పథకాన్ని అందిస్తూనే మరో పక్క విద్యా సంస్కరణలను అమలు చేసింది.. తద్వారా బడిలో హాజరుశాతం గణనీయంగా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2021లో విద్యా సంస్కరణలపై అధ్యయనం చేసింది. ఎంతోమంది నిపుణులైన ఉపాధ్యాయుల సూచనలతో 'నాడు-నేడు' పథకానికి శ్రీకారం చుట్టింది. మూడో తరగతి నుంచే అత్యున్నత ప్రమాణాలను అందిస్తూ సబ్జెక్టు టీచర్లతో విద్యా బోధన చేపట్టింది. ఫలితంగా 3వ తరగతి నుంచే విద్యార్థులకు బీఈడీ అర్హత గల సబ్జెక్టు టీచర్ల ద్వారా విద్యాబోధన అందిస్తున్నాడు. అంతేగాక 2014-2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మూసివేసిన 1,785 పాఠశాలలను తిరిగి తెరిపించింది. సర్కారు బడుల నిర్వహణలో ఇద్దరికీ ఉన్న వ్యత్యాసం ఇది. గత ప్రభుత్వం సర్కారు బడులపై చిన్నచూపు చూసింది. ప్రైవేటు యాజమాన్యాల మత్తులో పడి పూర్తిగా నిర్వీర్యం చేసింది. రకరకాల కారణాలతో పెద్ద సంఖ్యలో మూసివేసింది. పైగా విద్యనందించడం ప్రభుత్వ బాధ్యత కాదంటూ సరికొత్త భాష్యం చెప్పింది. ఫలితంగా వేలాదిమంది నిరుపేదలు చదువులకు దూరమయ్యారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ సర్కారు విద్యారంగంలో ప్రత్యేక సంస్కరణలు తీసుకొచ్చింది. ఆధునిక దేవాలయాలుగా తీర్చిదిద్దింది. ప్రతి గ్రామంలో సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత ఆకర్షణీయంగా తరగతిగదులను మార్చింది. మూతపడిన పాఠశాలలను తెరిపించడమే గాకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారు చేసింది. ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేసి... జాతీయ స్థాయి పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా పిల్లలకు తర్ఫీదునిచ్చింది. రాష్ట్రంలో నెలకొన్న విద్యావిప్లవం నేడు అంతర్జాతీయ వేదికల ప్రశంసలు అందుకునేలా చేసింది. ఉత్తమ ఫలితాల సాధనలో ముందంజ గత ప్రభుత్వం విధానాలతో నిర్వీర్యమైన ప్రభుత్వ విద్యను గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రిగా వై.ఎస్. జగన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అప్పటికే పలు సంస్థలు చేసిన అధ్యయనాల్లో ప్రాథమిక పాఠశాలల్లోని పిల్లలు వయసుకు తగిన అభ్యాస ఫలితాలను సాధించలేకపోతున్నారని, బోధనా ప్రమాణాలు సైతం తక్కువగా ఉన్నాయని తేల్చారు. ఆరో తరగతికి వచ్చే విద్యార్థులు తక్కువ లెర్నింగ్ స్టాండర్డ్ ఉంటున్నారని, సిలబస్ను సైతం అర్థం చేసుకోలేకపోతున్నారని, బేసిక్స్ కూడా తెలియడం లేదని తెలుసుకున్నారు. అప్పటినుంచి దానిని అధిగమించేందుకు ప్రత్యేక దృష్టిసారించారు. 2021-22 విద్యా సంవత్సరం నుంచి అంగన్వాడీల నుంచి ఉన్నత పాఠశాలల వరకు ప్రభుత్వంలోని అన్ని మేనేజ్ మెంట్లలోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు.

అక్షర విజేత
మంగళవారం, ఏప్రిల్ 09, 2024

# బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

**అక్షర విజేత విశాఖ బ్యూరో::**



మానవ జీవన విధానం ప్రతిబింబించే పండగ ఉగాది పండగ అని బ్రహ్మకుమారిస్ ప్రతినిధి బి కే రామేశ్వరి అన్నారు, సోమవారం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఉగాది సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా రామేశ్వరి మాట్లాడుతూ మన జీవితంలో జరిగే సంఘటనలు అన్నీ కూడా ఉగాది పర్వదినంతో ముడిపడి ఉంటాయన్నారు, అందువల్లే తీపి, కారం, చేదు ఇలా అన్నీ కూడా సమపాలల్లో మిలితం చేసి ఉగాది పచ్చడిగా చేస్తారని అన్నారు, నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ కూడా పలు దేవాలయాలను సందర్శించి ఆధ్యాత్మిక భక్తి భావంతో ముందుకు సాగాలన్నారు, బ్రహ్మకుమారీన్ ప్రతినిధి సత్యవతి మాట్లాడుతూ పురాణ ఇతిహాసాల్లో ఉగాది పర్వదినానికి ఎనలేని ప్రాధాన్యత ఉందన్నారు, మానవ జీవన విధానంలో జరిగే సంఘటనలు ఆధారంగా పంచాంగ శ్రవణంలో పలు అంశాలు సందర్భానుసారముగా ప్రస్ఫుటం అవుతాయన్నారు, కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు, అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగితే సమాజమంతా సస్యశ్యామలంగా ఉంటుందని తెలిపారు, ఈ సందర్భంగా పలువురికి ఉగాది పర్వదినానికి సంబంధించిన ఉగాది పచ్చడికి ఉపయోగపడే మామిడికాయలు, బెల్లం, అరటిపళ్ళు, వేప పువ్వు, చింతపండు రామేశ్వరి చేతుల మీదుగా అందజేశారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వాహకులు ఆర్ నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు బ్రహ్మకుమారిష్ అండగా నిలవాలని కోరారు, కొంతమంది నిరుపేద జర్నలిస్టుల పిల్లలను బ్రహ్మకుమారి దత్తత తీసుకుని విద్యాభ్యాసం చేయించినట్లయితే వారు ఉన్నత విద్యతో అపారమైన ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటారని అన్నారు, కార్యక్రమంలో పావని తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ శారదా పీఠాన్ని సందర్శించిన మంత్రి రోజా

**అక్షర విజేత పెందుర్తి::**



విశాఖ శ్రీ శారదా పీఠాన్ని ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోమవారం సందర్శించి శారద స్వరూప రాజశ్యామల అమ్మవారిని దర్శించిప్రత్యేక పూజలు చేశారు, అలాగే స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంధ్ర సరస్వతి స్వామివార్ల ఆశీస్సులను అందుకున్నారు, రానున్న ఎన్నికలలో విజయాన్ని సాధించడానికి శ్రీ శారదా పీఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసినట్లు స్వామి వార్ల ఆశీస్సులు అందుకున్నట్లుగా రోజా తెలిపారు, మంత్రి రోజా తో పాటు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి శారదా పీఠాన్ని సందర్శించ ప్రత్యేక పూజలు చేశారు.

## ఉగాది మహోత్సవాలకు వచ్చి భక్తుడు మృతి



**అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్టు :**

శ్రీశైలం ఉగాది మహోత్సవాలలో అపశృతి చోటు చేసుకుంది నీట మునిగి భక్తుడు మృతి. హైదరాబాద్ కు చెందిన శశి, ఇద్దరు స్నేహితులతో కలిసి శ్రీశైలం దర్శనానికి వచ్చి పుణ్యస్నానాలను ఆచరించేందుకు సోమవారం ఉదయం లింగాలగట్టు పాతాళ గంగలో నీట మునిగి ప్రమాదవశాత్తు శశి మృతి చెందాడు. ఇక్కడగజ ఈతగాళ్లను నియమించకపోవడం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్సవాల సమయాలలో వేలాదిమంది భక్తులు లింగాలగట్టు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించటం జరుగుతుంది. దేవస్థానం అధికారులు ఉత్సవాల సమయాలలో లింగాలగట్టు వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు భక్తులు కోరుతున్నారు.

## సొంగా రోషన్ కుమార్ విలేకరులతో పరిచయ కార్యక్రమం.



**అక్షర విజేత: చింతలపూడి**

ఏలూరు జిల్లా చింతలపూడి లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలోచింతలపూడి, లింగపాలెం మండలాల విలేకరులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోషన్ మాట్లాడుతూ విలేకరుల సమస్యలు నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని, ప్రతి విలేఖరికి ఇళ్ల స్థలం మంజూరు చేస్తా నని, విలేకరులు స్వతహాగా జీవించటానికి తగిన ఆర్థిక సహకారం అందిస్తానని తద్వారా వారు ఏదైనా చిరు వ్యాపారం పెట్టుకొని వెనులుబాటు ఉంటుందని అన్నారు. విలేకరులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఒక భవనం కూడా ఏర్పాటు చేస్తానని అన్నారు. సమాజానికి విలేకరులు ముందుండి సమస్యలను అధికారుల వద్దకు రాజకీయ నాయకులు వద్దకు తీసుకువెళ్తారని అలాంటివారి యోగక్షేమాలు చూడవలసిన బాధ్యత మా మీద ఉందని తప్పనిసరిగా మీ యొక్క సమస్యలను తీర్చి సమాజంలో మంచి పౌరులుగా జీవించటానికి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీకన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి, పట్టణ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు మాటూవెంకటరామయ్య, బోడభూషణం, వెంకులు, జనసేన అధ్యక్షులు చీదరాల మధుబాబు, బిజెపినాయకులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి వసంత

**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి**

కొండపల్లి మున్సిపాలిటీలోని వేంచేసియున్న నూకాలమ్మ తల్లి, అమ్మవారి సేవలో మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు తరించారు. కొండపల్లి బి కాలనీలోని శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి జాతరను పురస్కరించుకొని సోమవారం ఆలయానికి విచ్చేసిన వసంత కృష్ణ ప్రసాదు, మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు (గాంధీ) అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి నూకాలమ్మ ఆలయం కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు పార్టీలకతీతంగా నాయకులు పాల్గొన్నారు.



## క్రోధి నామ సంవత్సర ఉగాదిశుభాకాంక్షలు...... జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**



కృష్ణాజిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు సోమవారం తెలిపారు. ఈ నూతన తెలుగు సంవత్సరాదిలో జిల్లా ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని, ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ప్రశాంత జీవనం గడపాలని కోరుకున్నారు. ఉగాది పచ్చడిలో షడ్రుచులు వలె మన జీవితంలో కష్టసుఖాలు, మంచి చెడులు, లాభనష్టాలు ఉంటయని, వాటన్నిట నీ సంతోషంగా స్వీకరిస్తూ జీవితంలో ముందుకు సాగాలని, ఉగాది పండుగను బంధుమిత్రులతో సాంప్రదాయబద్ధంగా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు. క్రోధి నామ సంవత్సర ఉగాదిశుభాకాంక్షలు......జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

## ఇఫ్తార్ విందులో పాల్గొని వైఎస్ఆర్సీపీ అభ్యర్థి నల్ల గట్ల స్వామిదాసు



**అక్షర విజేత, విస్సన్నపేట**

విస్సన్నపేటలో జరిగిన ఇఫ్తార్ విందు లో తిరువూరు వైఎస్ఆర్సీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామి సోమవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎం.పి.పి పిల్లి మేరీ వనజాక్షి, పట్టణ అధ్యక్షు లు నెక్కలపు కుటుంబ రావు,,మైనారిటీ నాయకులు కోఆప్షన్ మెంబర్ జాఫర్ బాబా, జామియా మసీదు అధ్యక్షులు బాజీ బాబా, పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతిని భావితరాలకు చాటాలి




**అక్షరవిజేత,రెంటచింతల:**

సంస్కృతిని ప్రతిబింబించే పండుగలను నిర్వహిస్తూ మన తెలుగు సంస్కృతిని భావితరాలకు చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగు ఉపాధ్యాయుడు షేక్ అబ్దుల్లా అన్నారు. సోమవారం స్థానిక ఫాతిమా విద్యానికేతన్ లో ముందస్తు ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి పండుగలు, ప్రకృతికి విడదీయరాని సంబంధం ఉందని పేర్కొంటూ విద్యార్థులకు ఉగాది పండుగ విశిష్టతను వివరిస్తూ జరగబోయే మంచి, చెడులను గురించి తెలుసుకొని జరగబోయే చెడు పట్ల అప్రమత్తంగా ఉండటమే పంచాంగ శ్రవణం ఉద్దేశమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. స్టెఫీస్టార్ సహచర ఉపాధ్యాయినులతో కలిసి తెలుగువారి సంప్రదాయాల్లో భాగమైన షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. వసంతకాలంలో వచ్చే ఈ పండుగకు, ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందన్నారు. ఆకురాలే శిశిరం తర్వాత వచ్చే వసంత ఋతువులో ప్రకృతి కొత్త అందాలు సంతరించుకొని చెట్లు చిగురించి సకల చరాచర సృష్టి కొత్త ఉత్సాహంతో తొణికిసలాడుతుందన్నారు. బెల్లం, వేప పువ్వు, చింతపండు, మామిడి ముక్కలు, ఉప్పు, కారంతో చేసే ఉగాది పచ్చడి ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని గుర్తు చేయడమే కాక, తీపి పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారంతో కూడిన షడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడి ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తుందన్నారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి మర్రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## సొమ్ము ప్రభుత్వానిది సోకు సర్వేయర్ ది



**అక్షర విజేత,వల్నాడు బ్యూరో:**

మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలోని మండల సర్వేయర్ శ్రీనివాసరావుభారీ అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. మండల పరిధిలోని చౌటపాపయపాలెం, రెడ్డిగూడెం, రాజుపాలెం, గ్రామాలకు జగనన్న భూరక్ష పేరుతో డ్రోనులతో సర్వే చేయించి హద్దుల నిమిత్తం సుమారు 4,177 సర్వే రాళ్లులను పంపియున్నారు. హద్దుల నిమిత్తం ఒక్కొక్క రాయి నిర్మించేందుకు రాయికి 150 చొప్పున ప్రభుత్వం నుండి సుమారు6.26,550 నిధులు విడుదల చేసినట్లు తెలిపియున్నారు. కానీ మండల సర్వేలు కూలీలకు 105 చెల్లించి మిగిలిన 45 రూపాయలు చొప్పున 1.87.965 ట్రాన్స్పోర్ట్ పేరుతో తన జేబులో వేసుకున్నట్లు ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై జిల్లా స్థాయి అధికారులు స్పందించి జరిగిన అవినీతిని వెలికి తీసి అధికారులపై చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## క్రైస్తవులపై వేధింపులకు నిరసనగా ధర్నా....



**అక్షర విజేత, భీమవరం:**

ఇటీవలభీమవరం మరియు పరిసర ప్రాంతాలలో క్రైస్తవులపైపనిపట్టుకుని కొంతమంది మతోన్మాదించి వేధింపులకు గురి చేస్తున్నారని అలాగే వాట్సాప్ సోషమీడియా లో కవ్వింపు చర్యలు చేస్తున్నారని దీనికి నిరసనగా సోమవారం దళితాసంఘాల ఆద్వర్యంలోటౌన్ హాల్ రోడ్ లో కొంత సేపు ధర్నా నిర్వహించారు. క్రైస్తవులపై కక్ష సాధింపు చర్యలు, కవ్వింపు చర్యలు చేసేవారిని గుర్తించి వారిని అరెస్ట్ చేయాలనీ దళిత నాయకులుఈ ధర్నాలో డిమాండ్ చేశారు . దళిత క్రైస్తవులపై వేధింపులకు గురిచేస్తున్న వక్తులపై చర్యలు తీసుకోవాలి. ఈ ధర్నాలో మాజీ శాసనసభ్యుడు దిగుపాటి .రాజ్ గోపాల్, ఏపీ బహుజన జెఎసి రాష్ట్ర అధ్యక్షులు కోన జోసెప, దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంట సుందర్ కుమార్ బిబలరాం. కే. క్రాంతి బాబు, బిరుదగడ్డ. రమేష్, ఈది. రావి, బత్తుల .విజయ కుమార్, జి. అలీషా, విప్పర్తి సత్యవాణితదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా పశ్చిమగోదావరి జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం...!

### ఎన్డీఏ కూటమి బిజెపి ఎంపీ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ....

**అక్షరవిజేత,భీమవరం:**

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా పశ్చిమగోదావరి జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఎస్సీ మోర్చా కమిటీలో కొత్తగా ఎన్నుకున్న కమిటీలో పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా ఇంజేటి వెంకటేశ్వరరావు సారధ్యంలో రాబోయే ఎన్నికల్లో కూటమి పార్టీల ఎస్సీ అభ్యర్థులతో జనసేన తెలుగుదేశం బిజెపి కార్యకర్తలతో అభిమానులతో కలిసి పనిచేయాలని ఎక్కడ కూడా ఈగోలుకు తావు లేకుండా ముందుకు వెళ్లి అందరితో కలిసి పనిచేయాలని అందరూ ఒకటే అనే మోదీ గారు నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో నార్ని తాతాజీ కోమటి రవి పివి రాఘవులు నర్సి సోమేశ్వరరావు మిగిలిన బిజెపి ఎస్సీ మోర్చా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## నందివాహనంపై ఆదిదంపతులు



**అక్షరవిజేత, శ్రీశైలం :**

శ్రీశైల ఆలయం ఉగాది మహోత్సవాలలో భాగంగా సోమవారం సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీ స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను నందివాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలునిర్వహించబడ్డాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.

## వైసీపీకి మాజీ మంత్రి రాజీనామా



ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. శింగనమల నియోజకవర్గం వైసీపీ మాజీ మంత్రి శమంతకమణి సోమవారం రాజీనామా చేశారు. శమంతకమణి కుమారుడు అశోక్ కూడా పార్టీ పదవికి, సభ్యత్వానికి గుడ్ బై చెప్పారు. తమ రాజీనామా లేఖలను వైసీపీ అధిష్టానానికి పంపించారు.

## డంపింగ్ యార్డ్ వద్దకు గురజాల జగన్ మోహన్



చిత్తూరు నగరంలోని ఓబనపల్లి వద్ద గల మున్సిపల్ డంపింగ్ యార్డ్ లో అగ్నిప్రమాదం జరిగిన విషయం చిత్తూరు ప్రజలకు తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఎన్నికల ప్రచారంలో ఉన్న సోమవారం రాత్రి హుటా హుటిగా పరుగులు తీసి స్థానిక ప్రజలకు భయపడకండి నేను ఉన్నాను అని ధైర్యాన్ని నింపారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు బీజేపీ నాయకులు జనసేన ఉన్నారు.

## 19న కాణిపాకం హుండీల లెక్కింపు



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ హుండీ కానుకలను ఈనెల 19న లెక్కించనున్నట్లు దేవస్థానం ఛైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 7గంటలకు ఆలయ ఆస్థాన మండపంలో నిర్వహించే హుండీ కానుకల లెక్కింపునకు ఆలయ అధికారులు, సిబ్బంది హాజరు కావాలని కోరారు.

## మల్లయ్య కొండ శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు



తంబళ్లపల్లి మల్లయ్య కొండ మహా శివుని సన్నిధిలో సోమవారం. వందలాదిమంది భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యంలో సమర్పించి రేపటి ఉగాది పర్వదినాన క్రోధినామ సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆలయంలో మల్లయ్య దారుల డమరుకుల నాట్యాలు విన్యాసాలు ప్రత్యేక వాయిద్య బృందాలు తోపాటు, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన జానపద నృత్యం శివనామ స్మరణతో భక్తులను రంజింపజేశారు.

# తోట నగేష్ ను సత్కరించిన జనసైనికులు



**అక్షరవిజేత,పాయకరావుపేట:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలోనికి చేరిన పాయకరావుపేట నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకులు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ ను సోమవారం అరట్లకోట గ్రామానికి చెందిన జనసైనికులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. అరట్లకోట గ్రామ పంచాయితీ సర్పంచ్ పులగపూరి అప్పలనర్స ఆధ్వర్యంలో పాయకరావుపేట బృందావనంలోగల తోట నగేష్ స్వగృహానికి వెళ్లిన జనసైనికులు నగేష్ ను శాలువాలతో సత్కరించారు. పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తనను సత్కరించిన అరట్లకోట జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు తోట నగేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరట్లకోట పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ తూము వెంకటరమణ, 5 వ వార్డు మెంబరు సగ్గుర్తి నారాయణ, 10 వ వార్డు మెంబరు మారెళ్ల లక్ష్మి, గర్లంక పెద సత్యనారాయణ (దత్తుడు) , నల్లల రాజు, గర్లంక ప్రశాంత్, చోడిశెట్టి జార్జి, నారపురెడ్డి అప్పారావు, వేముల శ్రీకాంత్, పాలపర్తి నాగేంద్ర, తిరంశెట్టి అశోక్, బిజేపి మండల అధ్యక్షుడు వేముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడి లో ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందు




**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి:** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో సోమవారం రాత్రి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మైలవరం తెదేపా ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, టీడీపీ జనసేన పార్టీలు బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనాచౌదరి , విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) , వంగవీటి రాధా , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జలీల్ ఖాన్ , టీడీపీ ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల), జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తదితరులు పాల్గొన్నారు. శుభప్రదమైన రంజాన్ పవిత్ర మాసంలో ఇస్లాం విధిగా వేకువజామున ముందే ఉపవాస దీక్ష చేపడతారు. ప్రవక్త మొహమ్మద్ ఆచరణను పాటించి నియమ నిబద్ధతగా అల్లాహ్ ను ఆరాధించి దీక్షను విరమించే సమయమే ఇఫ్తార్ సమయం. ‘ఓ అల్లాహ్, నీ కోసమే నేను ఉపవాసం ఉన్నాను... నా మీద విశ్వాసం నమ్మకం ఉంచాను... నీవు అనుగ్రహించిన అన్నపానీయాలతో ఉపవాసం విరమిస్తున్నాను...’ అని చేసే దుఆకు అల్లాహ్ అంగీకారం లభిస్తుంది. తదుపరి కుటుంబ సమేతంగా కాని, సామూహికంగా మసీదుల్లో కాని ఇఫ్తార్ భోజనం చేస్తారు. రోజా సమయానికి అక్కడికి చేరుకున్న మైలవరం తెదేపా ఉమ్మడి అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం నాటి ఉపవాస దీక్షను విరమింప చేశారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. వారితో కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. నమాజులో పాల్గొని ప్రార్ధనలు చేశారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్ధనలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంకెం సీతారామ్ పై సోషల్ మీడియాలో అబద్ధ ప్రచారం...

- తనకు న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేసిన సీతారామ్...
- పాత ఫోటోలను ప్రస్తుత ఫోటోలుగా సోషల్ మీడియాలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి.... సీతారామ్!





9642877779

**అక్షర విజేత ,భీమవరం:** కాంగ్రెస్ పార్టీ వ్యక్తులే నాపై కుట్రలు పన్నుతున్నారని భీమవరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతారాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో ఆంధ్ర రాష్ట్రంలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో భీమవరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్ఎల్ఏ అభ్యర్థి క్రింద పోటీ చేయుటకు పార్టీ హైకమాండ్ నాకు సీటు ఇచ్చారని అన్నారు. నేను నా అనుచరులు మా విధి విధానాల గూర్చి మేము జనంలో తిరుగుచున్నాము. మా ఎదుగుదల ఓర్వలేని కాపవరం గ్రామానికి చెందిన (కొవ్వూరు మండలం) మహ్మద్ రఫియుల్ల బేగ్ కుమారుడు ఫసి నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పార్టీ అభ్యర్థిగా నా సీటు తొలగించాలని నన్ను పోటీ చేయకుండా నియంత్రించడానికి నేను 2015వ సం?రంలో గ్రంధి శ్రీనివాస్ ని కలిసి నట్టు ఫేస్బుక్కులోని ఫోటోని మా కాంగ్రెస్ పార్టీకి చెందిన వాట్సాఫ్ గ్రూపులో పోస్టు చేసి ఇప్పుడు నేను 2024లో సీటు వచ్చిన తరువాత గ్రంధి శ్రీనివాస్ ని కలసినట్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మరియు పార్టీ ముఖ్య నేతలకు కూడా పంపారని అన్నారు దీనిపై పార్టీ హైకమాండ్ నన్ను వివరణ కోరగా వారికి విషయం చెప్పానని అన్నారు. కాని పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు ఆందోళనలో ఉన్నారని అని పేర్కొన్నారు. దీనిపై చర్య తీసుకొనని యెడల మా కార్యకర్తలు, పార్టీ అభిమానులు మరింత ఆందోళన చెందుతారు.

# కొలికిపూడి శ్రీనివాసరావుకు బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు



**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో** తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామంల్లో ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి అభ్యర్థికి విస్తృతమైన ప్రజాదరణతో కొలికపూడి శ్రీనివాసరావుకు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ఆంజనేయ పురం గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థికి శ్రీరాముల వారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో కొలికపూడికి మహిళలు హారతులతో , పూలమాలలతో,యువత బైక్ లతో, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. రోడ్ షో నిర్వహిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు. అడుగడుగునా ప్రజల నీరంజనాలు అందుకున్నారు. ఈ ప్రచారంలో చంద్ర బాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఆ తర్వాత తిరువూరు నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు కొనసాగుతున్నారు. రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును పార్లమెంట్ సభ్యుడిగా కేసినేని శివనాద్ (చిన్ని)కి, శాసనసభ్యుడుగా కొలికిపూడి శ్రీనివాసరావు నాకు మీ అమూల్యమైన వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపటి మంత్రి సురేష్ షెడ్యూల్



కొండెపి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ మంగళవారం పలు కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఉదయం 11 కు జాళ్లపాలెంలో ఉగాదసందర్భంగా శ్రీ కొత్తపల్లి బ్రహ్మయ్య స్వామి వారి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4గంటలకు జరుగుమల్లి వైసీపీ కార్యాలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొంటారని, సాయంత్రం మర్రిపూడి మండలం తంగెళ్లలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో పాల్గొంటారు.

## భార్యను హత్య చేసిన భర్తను రిమాండ్ కు తరలించిన పోలీసులు



కొమరోలు లో భార్యను హత్య చేసిన భర్త నారాయణను పోలీసులు సోమవారం రిమాండ్ కు తరలించారు. భర్త నారాయణ ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని భార్య ప్రసన్న భర్తను నిలదీసింది.

దీంతో ఆగ్రహించిన భర్త నారాయణ భార్య తలపై బలమైన కర్రతో కొట్టాడు. అనంతరం ఆమె బాత్రూం లో కాలుజారి కిందపడి చనిపోయిందని నమ్మించే ప్రయత్నం చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కు తరలించారు.

## ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు



ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ సమస్యతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పొట్టి శ్రీరాములు వీధి రైల్వే స్టేషన్ రోడ్డులో రోడ్డుపైన కొంతమంది ఇష్టానుసారంగా తమ వాహనాలు నిలిపి ఉంచడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు సోమవారం తెలిపారు.

సంబంధిత అధికారులు పట్టించుకుని ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



జమ్మలమడుగు కొండ సుంకేసుల గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆశ్రమం నందు నివాసం ఉంటున్న ఆకుల పుల్లయ్య (72) అనే వృద్ధుడు అనారోగ్యంతో ఆదివారం మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఉన్న ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం మధ్యాహ్నం 12: 30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు.

# కుమారపురంలో గ్రామ దేవతల పండుగ





**అక్షరవిజేత,పాయకరావుపేట:**
కొత్త అమావాస్య సంధర్భంగా సోమవారం కుమారపురంలో గ్రామ దేవతలుగా కొలువై ఉన్న కనక దుర్గాలమ్మ, నూకాలమ్మ, మరిడిమ్మ అమ్మవార్ల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం 8 గంటల నుంచే ఆయా ఆలయాల వద్దకు చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకాలను సమర్పించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కొత్త అమావాస్య పండుగకు రాష్ట్ర నలుమూలల నుంచీ భక్తులు కుమారపురం తరలివచ్చారు. భక్తులు కోరిన కోర్కెలు నెరవేరిన తర్వాత ఆ భక్తులు ప్రతి సంవత్సరం క్రమము తప్పకుండా అమ్మవార్లను దర్శించుకుంటారు. అంతటి శక్తి, మహిమలు గల గ్రామ దేవతలను సోమవారం సుమారు 3000 మంది వరకూ భక్తులు దర్శించుకున్నారని సమరసత సేవా ఫౌండేషన్ ఖండ సంయోజక్ నీలాపు వెంకటరెడ్డి తెలియజేసారు.

# పరమటూరు గ్రామంలో వైసిపికి మరో షాక్ ..



శ్రీశైలం నియోజకవర్గం పరమటూరు గ్రామంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. సోమవారం గ్రామానికి చెందిన డి. గూడన్న, ఎస్. జలాల్ ఉద్దీన్, ఎల్. మద్దిలేటి, టి. మధు, రజాక్ తదితరులతో పాటు 30 కుటుంబాలు రఘుస్వామి రెడ్డి, రాఘవ రెడ్డి ల ఆధ్వర్యంలో వేల్పనూరు నందు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగులు




ఇటీవల బదిలీ అయిన కొందరు ఐఏఎస్‌లకు పోస్టింగులు ఇస్తూ సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా..

- ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా లక్ష్మీ షా
- స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా రాజాబాబు
- టీటీడీ జేఈవోగా గౌతమి
- మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్‌గా అంబేడ్కర్
- పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీగా వెంకట్రామిరెడ్డి
- సీసీఎల్ఏ కార్యదర్శిగా ప్రభాకర్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగింత.

# ఇఫ్తార్ విందులో పోల్గొన్న ఏర్పాటు చేసిన నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా






**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో:**
ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ నందు పనిచేస్తున్న పోలీస్ సిబ్బందికి మరియు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ పురస్కరించుకుని సోమవారం ఏ-కన్వెక్షన్ సెంటర్ నందు ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా నగరంలో పని చేస్తున్న పోలీస్ సిబ్బందికి మరియు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి వారికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రపంచంలో భారత దేశమునకు ఒక విశిష్టత ఉన్నదని, అన్ని మతాల సమ్మేళనము, సర్వమతాలను సమానంగా చూసేది ఒక్క భారత దేశంలోనే అని, దీని ద్వారా మత సామరస్యాన్ని చాటి చెప్పి ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. రంజాన్ పండుగకు ప్రధాన కారణం ముస్లింల పవిత్ర గ్రంథం దివ్య ఖురాన్ ఈ నెలలోనే ఆవిర్భవించింది. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యతవున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన 'రోజా'(ఉపవాస దీక్షలు), దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. కాబట్టి చాలా పవిత్రమైన రోజులు అని ఈ మాసంలో ముస్లింలు పవిత్రంగా, నిష్టగా, ఓపికతో ఉండి ఉపవాస దీక్షలు చేస్తారని, ప్రతి ఒక్కరు నిష్టతో ఉండుట వలన తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా తమ చుట్టు ప్రక్కల వారి ఆరోగ్యాన్ని కాపాడిని వారు అవుతారని, ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లింలందరికి ఇఫ్తార్ విందును అందించుట ద్వారా ఇది మత సామరస్యానికి ప్రతీకగా సమాజానికి చాటి చెప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు అధిరాజ్ సింగ్ రాణా, కె.శ్రీనివాస రావు, టి.హరికృష్ణ, కె.చక్రవర్తి, ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, బి.రామకృష్ణ గారు, ఏ.డి.సి.పి.లు టి.కనకరాజు, కృష్ణమూర్తి నాయుడు, డి.ప్రసాద్, ఆర్.శ్రీహరిబాబు, శ్రీ కె.ఆర్.ప్రసాద్, శశికాంత్ మరియు నగరంలో పని చేస్తున్న ఏ.సి.పిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, హెూమ్ గార్డ్ సిబ్బంది, మరియు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి మోసాలకు ప్రజలు సిద్ధంగా లేరు.....

– తోట సీతారామలక్ష్మి.



**అక్షరవిజేత,భీమవరం:**
ఏపీ అభివృద్ధిని కుంటుపరిచి అప్పులలో అగ్రస్థానంలో ఉంచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినముఖ్యమంత్రి జగన్ మోసపూరిత అబద్ధాలు మాటలు మరోసారి నమ్మి ప్రజలు ఓటు వేసేందుకు సిద్ధంగా లేరని పశ్చిమగోదావరిజిల్లా టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. జగన్ మోసాలను అరాచక హత్య రాజకీయాలను ఎన్డీఏ కూటమి అధినేతలు చంద్రబాబు పవన్ పురిందేశ్వరిలు ప్రజలలో విస్తృత ప్రచారం చేస్తున్నందున జగన్ తట్టుకోలేక అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశంలోనే ప్రప్రదంగా సంక్షేమాలను ప్రవేశపెట్టిన అన్న ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి పరిశ్రమల స్థాపన వాణిజ్య వ్యాపారలలో అనేకమంది ప్రజలకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేశారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చంద్రబాబు విజన్ 20 లక్షల మంది నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని ఉపాధి అవకాశాలు లేని వారికి నిరుద్యోగ భృతిని అందిస్తూ మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్లను విడుదల చేస్తారన్నారు. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి 15 వేల రూ, ప్రతి రైతుకు ఏట 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్ను ఉచితంగా సరఫరా చేయనున్నామని ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందించనున్నామని తెలిపారు. అసమర్ధ ముఖ్యమంత్రి జగన్ దింపేందుకు రాష్ట్ర ప్రజలంతా వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని రానున్నది ఎన్డీఏ కూటమి చంద్రబాబు ప్రభుత్వమన్నారు.


# అభివృద్ధి, సంక్షేమమే మన ప్రభుత్వ నినాదం...!

- రాజకీయాల్లో విశ్వసనీయతకు నిదర్శనం ముఖ్యమంత్రి జగన్..
- ప్రజా సేవ చేయాలనుకుంటే వైసీపీలో చేరండి...
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**అక్షరవిజేత,భీమవరం:**
అభివృద్ధి, సంక్షేమమే మన ప్రభుత్వ నినాదం అని, రాజకీయాల్లో విశ్వసనీయతకు నిదర్శనం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం తోలేరు గ్రామపంచాయతీ పరిధిలోని పడమటి పాలెం నుండి సుమారు 50 మంది టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు సోమవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన ప్రజా సేవ చేయాలనుకుంటే కచ్చితంగా తమ వైసిపి పార్టీ వేదికగా చేసుకుని ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేయాలని టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. కుల మత రాజకీయాలకు అతీతంగా ఒక ప్రక్క సంక్షేమాన్ని, మరో ప్రక్క అభివృద్ధిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్ల ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు ఎందుకు రాజకీయంగా చూస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మన రాష్ట్రాన్ని మన నియోజకవర్గాన్ని మన ప్రాంతాన్ని మన గ్రామాన్ని ఏ ప్రభుత్వమైతే అభివృద్ధి చేసిందో, ఏ ప్రభుత్వమైతే సంక్షేమ పథకాలు అమలు చేసిందో ఆ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా ఆయన అమలు చేశారని వెల్లడించారు. 2014లో చంద్రబాబు 600 కు పైగా హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. కాని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కరోనా లాంటి భయంకరమైన వైరస్ కారణంగా రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలను ఆదుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మరోసారి సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే కచ్చితంగా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాల్సి ఉందని వెల్లడించారు. రాష్ట్రస్థాయిలోనే భీమవరం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న తనకు ఈసారి కూడా ప్రజల అండదండలు మరింతగా ఉండాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో శీలం సతీష్, శీలం రమేష్, వేండ్ర సూర్య, శీలం శ్రీను, శీలం గణేష్, పీతాని రాము, పితాని వెంకటేష్, విజయ్ కుమార్, సత్యనారాయణ, కడలి రామకృష్ణ, పితాని ఉమామహేశ్వర్, కడలి జోగయ్య, బొక్కా ధనుంజయ, వేండ్ర విజయకుమార్, దొంగ సత్యనారాయణ, శేఖర్, నాగరాజు ,సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చవ్వాకుల సత్యనారాయణ, కోడి శ్రీను, మండపాక రాంబాబు, తంగెళ్ళ బాబు, వేండ్ర కనకయ్య, వేండ్ర సూరిబాబు, శీలం వీర రాఘవులు, ఇంటి కాంతారావులు ఉన్నారు.

# ఘోర ప్రమాదం..ఇద్దరు దుర్మరణం



యలమంచిలి మండలం కలగంపూడి పెట్రోల్ బంకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూ. గో. జిల్లా నుండి కొబ్బరిదింపు కార్మికులు కాజ గ్రామం వైపు మోటార్ సైకిల్ పై వెళ్తున్నారు. ఈ క్రమంలో భీమవరం నుండి కాకినాడ వెళ్తున్న కారు వారిని బలంగా ఢీకొంది. ఈప్రమాదంలో తూ. గో. జిల్లా గుడిమూడి లంకకు చెందిన ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. యలమంచిలి ఎస్సై శివనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# 13 మంది వాలంటీర్స్ రాజీనామా



గోపాలపురం మండలం దొండపూడి గ్రామానికి చెందిన 13 మంది వాలంటీర్స్ సోమవారం రాజీనామా చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాలంటరీ వ్యవస్థను ప్రత్యర్థులు గోనేసంచులు మోసే ఉద్యోగం గాను 5000 రూపాయలు ఉద్యోగం ఒక ఉద్యోగమేనా అంటూ రకరకాల ఆరోపణలు చేసిన చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లా మాటలకు మా మనోభావాలను దెబ్బతీసినందుకుగాను స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నామని వారు తెలిపారు.

# దళాలయివలసలో ఆరోగ్య సురక్ష



గరుగుబిల్లి మండలం దళాలయివలస గ్రామంలోని సోమవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య ధికారి డాక్టర్ కె. కె. సాగర్ వర్మ పాల్గొని వైద్య పరీక్షలు చేసారు.

గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు మందులు పంపిణీ చేశారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ద్రావణాలు తీసుకోవాలని డాక్టర్ సూచించారు.

# ముమ్మరంగా తనిఖీలు



ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీ లను చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గుమ్మలక్ష్మీపురం మండలం, చెముడుగూడ పంచాయతీ, తాటిశీల లో ఏర్పాటు చేసిన పోలీసుల చెక్ పోస్టు వద్ద ఎల్విన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ బి. శివప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలను చేపట్టారు. ఆంధ్రా నుంచి ఒడిశా వైపు వెళ్లే వాహనాలను, అలాగే ఒడిస్సా నుంచి ఆంధ్ర రాష్ట్రంలోకి వస్తున్న వాహనాలను తనిఖీ చేశారు.

# పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు మాత్రమే...

- విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే లక్ష్యంగా పనిచేసిన ముఖ్యమంత్రి జగన్..
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**అక్షరవిజేత,భీమవరం:**
పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు మాత్రమేనని, అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య కోసం వేలాది కోట్ల నిధులను ఖర్చు చేయడం జరిగిందని రాష్ట్రప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం భీమవరం మండలంలోని పెదగరువు, తుందుర్రు, జొన్నలగరువు గ్రామాలలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నవరత్న పథకాలలో ఒకటైన జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, పూర్తి ఫీజు రియంబర్స్మెంట్, అమ్మ ఒడి, జగనన్న విదేశీ విద్య లాంటి అనేక పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసి విద్యార్థుల ఉన్నతి భవిష్యత్తు కోసం పనిచేశారని అన్నారు. నాడు నేడు పథకంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పోరేట్ స్థాయికి మించి అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పిల్లలు చదువులు భారం తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే భావనతో ఇన్ని సంక్షేమ పథకాలను వేలాది కోట్లు ఖర్చుపెట్టి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు, మరికొన్ని సంక్షేమ పథకాలు కూడా అమలు చేయడానికి మేనిఫెస్టోను సిద్ధం చేశారని అన్నారు.

**ఆక్వా ఫుడ్ పార్క్ ను తామే వ్యతిరేకించాం...**
తుందుర్రు గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఫుడ్ పార్క్ నిర్మాణం జరుగుతున్న సమయంలో ప్రజల నిర్ణయం మేరకు తామే రంగంలోకి దిగడం జరిగిందని ఈ విషయాన్ని గ్రామ ప్రజలు



మరిచిపోకూడదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఆనాడు స్థానికంగా ఉన్న తెలుగుదేశం ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు ఆక్వా ఫుడ్ పార్కుకు పూర్తి మద్దతిచ్చి, ఆందోళన చేస్తున్న వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిన విషయాన్ని కూడా గ్రామ ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. అయితే నాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నేటి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి స్వయంగా తణుకులోని జైలుకు వెళ్లి ఫుడ్ పార్క్ బాధితులను పరామర్శించడంతోపాటుగా అక్కడనుండి ఈ గ్రామం వచ్చి ప్రజలకు అండగా బహిరంగ సభ కూడా నిర్వహించారని తెలిపారు. ఈ విషయాలన్నీ కూడా ప్రజలు మరిచిపోకూడదని అన్నారు. తాము ఎప్పుడూ ప్రజల పక్షానే ఉన్నామని వెల్లడించారు.

**వైసిపి లోకి భారీగా చేరికలు**
భీమవరం మండలంలోని పెదగరువు, తుందుర్రు గ్రామాలలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో పెద్ద ఎత్తున జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు వైసీపీలో చేరారు.

# ఫ్యాన్ స్పీడ్ పెంచుతున్న నూకాతోటి రాజేష్

- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మం
- దుటెండలోనూ ఓటర్లను అభ్యర్థిస్తున్న రాజేష్



**అక్షర విజేత కెవిబిపురం**
సత్యవేడు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్ కెవిబిపురం మండలంలో సోమవారం ప్రచారాన్ని వేగం పెంచారు కోటమంగాపురం దిగువ పుత్తూరు సదాశివ పురం వడ్డీ కండ్రిగ బొజ్జయ్య కండ్రిగ సిద్ధమనాయుడు కండ్రిగ బంగారమ్మ కండ్రిగ తదితర గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు ఈ ప్రచారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా త్వరలో జరుగు సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు అదేవిధంగా ఎంపీ అభ్యర్థి గురుమూర్తి సైతం ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు 2024 ఎన్నికల్లో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉంటేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు ఈ ప్రచారంలో పార్టీ నేతలు కృష్ణయ్య నందకుమార్ మాధవి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి జెడ్పిటిసి మూర్తి మునెమ్మ హరిబాబు సూరిబాబు అరుణ్ కుమార్ దేరాల శ్రీనివాస్ యాదవ్ రాజేష్ రమేష్ ప్రసాద్ చిన్నప్ప, గోపి తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ సబ్ ప్లాన్ ను ఎందుకు అమలు చేయడం లేదు?

- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీలకు ఇచ్చిన హక్కులను ఈ ప్రభుత్వం ఎందుకు కాలరాస్తోంది?



**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రజలు:**
ఎస్సీ సబ్ ప్లాన్ ను అమలు చేయకపోవడం వల్ల ఎంతోమంది పేదల కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నాయని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీలకు ఇచ్చిన హక్కులను ఈ ప్రభుత్వం ఎందుకు కాలరాస్తోందని మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్సీ సోదరులతో సోమవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో టీడీపీ ఉమ్మడి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతంగా పని చేసి గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 95% సీట్లను గెలుచుకున్నాను. నా సొంత కుటుంబ సభ్యులు మాదిరిగా భావించి వారందరిని గెలిపించాను.మైలవరంలో సర్పంచిగా మంజుభార్గవి గెలుపు కోసం, రెడ్డిగూడెంలో సర్పంచిగా మల్లాది రాణి గెలుపు కోసం ఎంతో కష్టపడ్డాను.జి.కొండూరు సర్పంచిగా అరుణమ్మ పోటీ చేస్తే నేను కూడా ఉండి రాత్రిపూట ఆయాచోట్ల నిద్రాహారాలు లేకుండా అక్కడే ఉండి వారందరిని గెలిపించుకున్నాను.వారందరినీ గెలిపించడమే కాకుండా ఆయా గ్రామాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారు పర్యటించి, ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో నా స్వంత సొమ్ముతో వారందరికీ టూ వీలర్స్ (స్కూటీలు) కొనిచ్చాను.మా నాన్న కి ఆప్తమిత్రుడు కోపూరు సంగీతరావు. నా కులం, నా మతం నా ఇంటి గుమ్మం వరకే. మనం గుమ్మం దాటి బయటకు వచ్చిన తర్వాత అందరి కులాలు అందరి మతాలు తెలుగుదేశం పార్టీనే.ఎస్సీలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులన్నీ రక్షించాలనేదే నా నినాదం. నా ఎస్సీ కులస్తుందని నేను ఎంతో గౌరవించాను, అక్కున చేర్చుకున్నాను.ఎస్సి సోదరులంతా నా కుటుంబ సభ్యులు. నా సోదరులు. వారి కోసం నేను ఏదైనా చేయటానికి సిద్ధంగా ఉన్నాను. నా సోదరులు జగన్మోహన్ రెడ్డి మాయలో పడకూడదు.ఎస్సీ సోదరులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా సంతోషంగా ఉండాలి. ఎస్సీ సోదరులందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికే దూరమయ్యారు.మాకు తాత్కాలిక తాయిలాలు వద్దు. మేము తాత్కాలిక తాయిలాల వల్ల ఓట్లు వేసే పిచ్చోళ్ళం కాదంటూ స్వయంగా ఎస్సి సోదరులే నాతో ప్రస్తావించారు. సంక్షేమ పథకాలు ఏపీలో ఉన్న అన్ని కులాలకు వర్తింపజేశారు.కానీ రాజ్యాంగపరంగా ఎస్సీలకు ప్రత్యేకంగా అమలు చేయాల్సిన ఎస్సీ సబ్ ప్లాన్ ను ఇంతవరకు అమలు చేయలేదు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో స్వయంగా రుణాలు తీసుకొని ఎస్సీ సోదరులు వ్యాపారాలు పెట్టుకుని ఎంతో అభివృద్ధి చెందేవారు.ఎస్సీ సోదరులంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడెప్పుడా ఓడించాలనే కంకణం కట్టుకున్నారు.ఈ విషయాన్ని స్వయంగా వారే చెప్పారు.మేక్ ఇన్ ఇండియాతో ప్రధాని మోడీ ఆత్మనిర్భర్ భారత్ పేరుతో ఎంతోమందిని ప్రోత్సహిస్తున్నారు.కానీ ఆంధ్రప్రదేశ్లో మాత్రం పరిశ్రమలు సరిగా రావడం లేదు. విద్యుత్ బిల్లులు విపరీతంగా పెరిగిపోయాయి. విద్యుత్ చార్జీల పెంప వల్ల ఉత్పత్తి వ్యయం అధికమైంది. అందుకే ఏపీలో పరిశ్రమలు పెట్టేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. పరిశ్రమలు లేక ఉద్యోగాలు రావడం లేదు. ఉద్యోగాలు లేకపోవడం ఈ రాష్ట్రానికి, పేదలకు పెను శాపం.అమెరికాలో కూడా ఎంతోమంది ఎస్సీ సోదరులు మంచి మంచి ఉద్యోగాలు పొంది స్థిరపడ్డారు.విదేశీ విద్యాదీవెన పథకాన్ని కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఎస్సీలను అడ్డం పెట్టుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నేను వ్యతిరేకం. నాకు సమాజంలో ఉన్న పేదలందరికీ జీవన ప్రమాణాలు పెంపొందించడమే ప్రధాన లక్ష్యం.ఈ నెల 14న సాయంత్రం జయహో బీసీ సమావేశం, 16న ఎస్సీ విభాగం సదస్సు. ఈ రెండు సదస్సులను జయప్రదం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరిలో చైతన్యం తీసుకురావాలి. ఎవరికి వారు కష్టపడి పనిచేసి బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ మహాకూటమి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్సీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ గొప్పతనం చెప్పి చిరంజీవి ఎమోషనల్ ట్వీట్!!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఏపీ రాజకీయాల్లో ఎన్నికలలో పోరాటం చేస్తూ ఈసారి ఎలాగైనా అధికారాన్ని దక్కించుకోవాలని ప్రయత్నం చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు సోదరుడు చిరంజీవి తాను బాసటగా ఉన్నానంటూ తాజాగా ఇచ్చిన భారీ విరాళంతో చిరంజీవి జనసేనకు మద్దతుగా ఉన్నట్టుగా స్పష్టంగా కనిపిస్తుంది. చిరంజీవి ఎమోషనల్ పోస్ట్ మొదటి నుంచి పవన్ కళ్యాణ్ పైన నా తమ్ముడు అంటూ విపరీతమైన ప్రేమను వ్యక్తం చేసే చిరంజీవి ఈసారి ఎన్నికలలో జనసేన పార్టీ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ లక్ష్యం కోసం తాను సైతం అంటూ ఐదుకోట్ల రూపాయల విరాళాన్ని అందించి తన మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ జనసేనపార్టీ కోసం అందించిన విరాళం గురించి చిరంజీవి ఎక్స్ వేదికగా ఎమోషనల్ పోస్టు పెట్టారు. పవన్ చేసిన ఆ పని నాకు సంతోషం కలిగించింది అందరు అధికారంలోకి వచ్చిన తరువాత సాయం చేస్తాం అంటారు. కానీ అధికారం లేకపోయినా పవన్ కళ్యాణ్ పేద ప్రజల కోసం నేనున్నానని బాసటగా నిలబడుతున్నారని చిరంజీవి తన పోస్టు ద్వారా పేర్కొన్నారు. అధికారంలో లేకపోయినా పవన్ కళ్యాణ్ తన సంపాదన ని రైతు కూలీల కోసం వినియోగించటం నాకు సంతోషాన్ని కలిగించిన విషయం అని చిరంజీవి వెల్లడించారు. నేను సైతం జనసేనకి విరాళం ఇచ్చా తన స్వార్జితం సమాజం కోసం ఖర్చు పెట్టే మనసున్న తమ్ముడు పవన్ కళ్యాణ్ లక్ష్యానికి కొంతైనా ఉపయోగపడుతుందని నేను సైతం జనసేన కి విరాళాన్ని అందించాను అంటూ ఎక్స్ వేదికగా చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఇక ఈ పోస్టులో పవన్ కళ్యాణ్, నాగబాబు చిరంజీవితో మాట్లాడుతున్న, పవన్ కళ్యాణ్ చిరంజీవి ఆశీర్వాదాలు తీసుకుంటున్న, చిరంజీవి ఎంతో సంతోషంగా తన తమ్ముడికి ఐదు కోట్ల రూపాయల చెక్ అందజేస్తున్న ఫోటోలను పోస్ట్ చేశారు. పవన్ సేవా దృక్పథాన్ని చెప్పిన చిరంజీవి ఒక మాటలో చెప్పాలంటే చిరంజీవి పోస్ట్ ద్వారా పవన్ కళ్యాణ్ యొక్క లక్ష్యాన్ని, పవన్ కళ్యాణ్ సేవా దృక్పథాన్ని, పవన్ కళ్యాణ్ ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. మరి చిరంజీవి కూడా జనసేనానికి మద్దతు ఇస్తున్న క్రమంలో ఈసారి మెగా ఫ్యాన్స్ పవన్ కళ్యాణ్ ను తమ ఓట్లతో ఆదరిస్తారా ? అన్నది తెలియాల్సి ఉంది.

# టీడీపీ కూటమి మేనిఫెస్టో పై కీలక నిర్ణయం - వైసీపీకి పోటీగా..!!



ఏపీలో ఎన్నికల రాజకీయం హోరా హోరీగా మారుతోంది. ప్రధాన పార్టీలు విజయం పైన ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అధికారంలోకి వస్తే అమలు చేసే నిర్ణయాల గురించి ప్రచారంలో వివరిస్తున్నారు. ఇక, మూడు పార్టీల ఎన్డీఏ కూటమి..వైసీపీ తమ మేనిఫెస్టోల రూపకల్పన పైన ఫోకస్ చేసాయి. టీడీపీ ఇప్పటికే సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించింది. ఇటు జగన్ ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. ఈ సమయంలోనే టీడీపీ కూటమి మేనిఫెస్టో పైన కీలక నిర్ణయం తీసుకుంది. టీడీపీ మహిళా ఓట్ బ్యాంక్ లక్ష్యంగా సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించింది. ఇప్పుడు టీడీపీకి బీజేపీ, జనసేన కలవటంతో మూడు పార్టీల ఎన్నికల హామీలను కలగలిపి ప్రజా మేనిఫెస్టోగా ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు పార్టీల నుంచి నియమితులైన నేతలు సమన్వయ కమిటీగా మేనిఫెస్టో హామీల పైన కసరత్తు చేస్తున్నారు. తాజాగా ప్రజల నుంచి మేనిఫెస్టోలో చేర్చే అంశాల పై సూచనలు, సలహాలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇందు కోసం టోల్ ఫ్రీ నెంబర్ ప్రకటించారు.


8341130393 నెంబర్ కు సాధారణ ప్రజలు తమ సూచనలు, సలహాలను వాయిస్ మెసేజ్, సందేశం, పీడీఎఫ్ రూపంలో పంపవచ్చని పార్టీల నేతలు వెల్లడించారు. మరో వైపు సీఎం జగన్ తన బస్సు యాత్ర సమయంలో వివిధ వర్గాల ప్రజలతో మమేకం అవుతున్నారు. ప్రజాభిప్రాయాలను తెలుసుకుంటూ మేనిఫెస్టోలో చేర్చందుకు ఆరా తీస్తున్నారు.

ప్రజల నుంచి లిఖిత పూర్వకంగా అభిప్రాయాలు చెప్పందేకు అవకాశం కల్పిస్తున్నారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసామని చెబుతున్న జగన్..తాము చేసేదే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటన చేస్తామని స్పష్టం చేసారు. చంద్రబాబు ఓట్ల కోసం హామీలిస్తారని..అమలు చేయరని ప్రతీ సభలోనూ విమర్శిస్తున్నారు.

మేనిఫెస్టోలో జగన్ ఇచ్చే హామీల పైన ఆసక్తి నెలకొంది. రెండు వైపులా మేనిఫెస్టో పైన కసరత్తు జరుగుతోంది. దీంతో... హోరా హోరీ ఎన్నికల పోరులో మేనిఫెస్టో గేమ్ ఛేంజర్ గా నిలవనుంది.

# ఏపీ ప్రజలకు శుభవార్త

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ముఖ్యంగా ఏపీలో మార్చి నెల నుంచే ఎండలు కాస్త ఎక్కువగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో 36 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదు అవుతుంది. మే నెలలో ఎండలు 50 డిగ్రీలకు చేరుకుంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మండుతున్న ఎండలు భరించలేక ప్రజలు ఎక్కడ నీడ ఉంటే అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తప్పనిసరి అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచనలు కూడా చేస్తున్నారంటే ఎండ తీవ్రత ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలోని 107 మండలాల్లో తీవ్ర గాడ్పులు, 235 మండలాల్లో వడగాడ్పులు వీచాయని..



రానున్న రెండురోజులు కూడా వడగాడ్పులు కొనసాగుతాయని హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఏపీలో మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. ఒడిశా నుంచి ఛత్తీస్‌గఢ్, విదర్భ, కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు ద్రోణి విస్తరించిందని.. దీని ప్రభావంతో మంగళవారం నుంచి ఏపీలో చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది.